# ప్రజల మాట ప్రగతి బాట

## సికింద్రాబాద్ నియోజకవర్గం

## ప్రచారం ముమ్మరం



వృదుర్ధాలిని సత్కరిస్తున్న పద్మారావు గౌడ్



వృద్ధుడికి కరపత్రాన్ని అందజేస్తూ ప్రచారం చేస్తున్న పద్మారావు కుమారుడు త్రినేత్ర గౌడ్, పార్టీశ్రేణులు

## నేడు ఓయూ స్నాతకోత్సవం

### గవర్నర్‌ను ఆహ్వానించిన ఓయూ వీసీ



గవర్నర్‌ను ఆహ్వానిస్తున్న ఓయూ వీసీ తదితరులు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 30: ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు చాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్య అతిథిగా అడోబ్ సీఈవో శంతను నారాయణ్ హాజరై స్నాతకోత్తర ఉపన్యాసాన్ని వెలువరించనున్నారు. ఈ వేడుకలోనే శంతను నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందించనున్నారు. వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ వేడుకల్లో మొత్తం 1024 మందికి పీహెచ్‌డీ పట్టాలు, 58 మందికి బంగారు పతకాలు ప్రదానం చేయనున్నట్లు వివరించారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 30: ఒకరికి ఒకరు తోడుగా నిలిచినప్పుడే ప్రేమైక సమాజం సాధ్యపడుతుందని అరుణోదయ ఓల్డేజ్ హోమ్ చైర్‌పర్సన్ తాళ్ల లావణ్య అన్నారు. సమాజంలో అనాథలు, నిరుపేదలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సూచించారు. నగరానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దంపతులైన సుధీర్, దివ్యల కూతురు ఆద్య జన్మదిన వేడుకలను హోంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంలో అన్నదానం నిర్వహించి, నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సతీశ్, రాజు, హోం సెక్రెటరీ చిన్నాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా పద్మారావు గౌడ్‌ను సన్మానిస్తున్న మెట్టుగూడ ప్రజలు



పద్మారావు గౌడ్‌కు మంగళహారతి ఇస్తున్న మహిళలు

# అభివృద్ధికి చిరునామా 'బీఆర్‌ఎస్'

### మెట్టుగూడలో ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

అడ్డగుట్ట, అక్టోబర్ 30 : అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్ పార్టీకే ఓటేసి బంపర్ మెజార్టీతో గెలిపించాలని డిప్యూటీ స్పీకర్, బీఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెట్టుగూడలో ఆయన రెండోరోజు స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీతతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి కారు గుర్తుకే ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా డీబీఆర్ గల్లీ, మైలార్ గడ్డ, ఎస్‌వీఎస్ గల్లీ, పాండవ బస్తీ, పార్థీబస్తీ, దూద్‌బావి, చింతబావి, శ్రీదేవి థియేటర్, చిలకలగూడ, ఓల్డ్ పోస్టాపీస్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ పార్టీ అంటే అభివృద్ధికి చిరునామా అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతాశోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు రాసూరి సునీత, సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి, శైలజా, బీఆర్‌ఎస్ యువనేతలు కిశోర్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, కిరణ్ గౌడ్, త్రినేత్ర గౌడ్, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు లింగాని శ్రీనివాస్, కరాటే రాజు, ఏఆర్ కృష్ణ, వంజరి సతీష్‌కుమార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకే ఓటేయాలని ప్రజలకు సూచిస్తున్న పద్మారావు గౌడ్



పద్మారావుకు మిఠాయి తినిపిస్తున్న మహిళ

## తండ్రి కోసం తనయుల ప్రచారం

అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ...అభివృద్ధికి పెద్దపీట వేసే డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పద్మారావు గౌడ్ కుమారులు, బీఆర్‌ఎస్ యువ నాయకులు కిశోర్ గౌడ్, కిరణ్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్‌లు మెట్టుగూడలో పార్టీశ్రేణులతో కలిసి ప్రతి గల్లీ, బస్తీ, కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకే ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు గుండవేణి రాజేష్ గౌడ్(పెద్దన్న), కృష్ణ, ప్రకాష్, గోవిందన్, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మీకే మా ఓటు: కారు గుర్తుకే ఓటేస్తామని పద్మారావు గౌడ్‌కు మాట ఇస్తున్న వృద్ధురాళ్లు, మహిళలు



బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఎగురవేస్తున్న పద్మారావు గౌడ్



పద్మారావు గౌడ్‌ను గజమాలతో సన్మానిస్తున్న పార్టీశ్రేణులు



ప్రచారంలో భాగంగా ఓ మహిళను ఆప్యాయంగా మాట్లాడుతున్న పద్మారావు గౌడ్